


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 238 | శుక్రవారం 15 మే 2026 | పేజీలు 8 | వెల : 05


## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ

- మే 30 నుంచే అమలు : ఈసీ
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ఎస్ఐఆర్
- మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్న ప్రక్రియ
- మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన




## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?

- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు
- స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం






## బ్యాక్‌లాగ్‌లు తగ్గించాలి

- గ్యాస్ పంపిణీలో జాప్యంపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం
- కొన్నిచోట్ల సిలిండర్ల పంపిణీలో భారీ బ్యాక్‌లాగ్‌లు
- ఐదు రోజుల్లో డెలివరీ చేయాలని మంత్రి ఆదేశం
- పౌరసరఫరాల అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్



## సమయపాలన పాటించరా?

- కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- ఇంధన పొదుపు భేటీ
- అధికారుల ఆలస్యంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం
- అధికారులు లేరేంటని విజయానంద్‌ను ప్రశ్నించిన సీఎం
- సీరియస్ యాక్షన్‌కు ఆదేశం

# వారానికి ఒకరోజు నో వెహికల్ డే

ప్రధాని పొదుపు చర్యలపై కేబినెట్ భేటీలో కీలక చర్చ

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

దాదాపు 40కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం

ప్రధాని మోదీ పొదుపు పిలుపు చర్యలపై ప్రత్యేకంగా చర్చ




**అమరావతి**

ప్రధాని మోదీ పొదుపు చర్యల పిలుపుపై ఈ రోజు సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ సమావేశంలో 40కిపైగా అజెండా అంశాలపై చర్చించారు. ఇప్పటికే తమ కాన్వాయ్ వాహనాలు తగ్గించాలని భద్రత సిబ్బందికి ఇప్పటికే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్? సహా మంత్రులు ఆదేశాలు ఇవ్వగా అధికారులు, ఆ దిశగా చర్యలు తీసుకుని కాన్వాయ్?ని తగ్గించారు. అలానే కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని ఇతర మార్గాలు చూడాలని ఇంక ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం కల్పించే కీలక అంశంపై చర్చించారు. భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, - మిగతా 3లో

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

- మే 29లోపు లిఖితపూర్వక వాదనలకు అనుమతి
- అయ్యప్ప ఆలయంలో మహిళలపై వివక్ష అంశంపై ముగిసిన వాదనలు
- మే 29లోపు లిఖితపూర్వక వాదనలు సమర్పించవచ్చన్న సుప్రీంకోర్టు





## సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

- ఉగ్రవాదంపై కనికరం అస్సలొద్దు: ఎస్ జైశంకర్
- ప్రపంచ స్వరూపం మారుతున్న వేళ బ్రిక్స్ సమావేశానికి ప్రాధాన్యం
- కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన.. సైనిక ఘర్షణలకు బదులు శాంతి చర్చలకు ప్రాధాన్యమివ్వాలి
- బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం

## 'గ్రేటర్' నగరాలుగా విజయవాడ, తిరుపతి

రెండు నగరాల్లో 138 పంచాయతీల విలీన ప్రతిపాదన

మహా విశాఖలో మరో 63 పంచాయతీలను చేర్చేందుకు కసరత్తు

జనగణన పూర్తయ్యేలోగా ప్రక్రియ పూర్తి చేయనున్న పురపాలకశాఖ

3 నగరాల్లో పంచాయతీలు విలీనమైతే పెరగనున్న విస్తీర్ణం

**విజయవాడ**

విజయవాడ, తిరుపతిని 'గ్రేటర్' నగరాలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పంచాయతీల విలీనంతో నగరాల విస్తీర్ణం విపరీతంగా పెంచి అభివృద్ధికి కొత్త దిశ చూపే ప్రయత్నం మొదలైంది. విశాఖలోనూ మరిన్ని పంచాయతీలు చేర్చి మహానగర విస్తరణకు కసరత్తు చేస్తోంది. జనగణన పూర్తయ్యేలోగా ప్రక్రియ పూర్తి చేసి పట్టణాభివృద్ధికి బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో - మిగతా 3లో






## రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

- ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్
- గత 22 ఏళ్లలో రాహుల్ గాంధీ 54 విదేశీ ట్రిప్పులు
- ఈ పర్యటనల మొత్తం ఖర్చు రూ.60 కోట్లు
- ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లే
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర

# వేగంగా మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు

- అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్
- 12 టవర్లలో సౌకర్యాలు ఎలా ఉన్నాయంటే?
- దశల వారీగా పూర్తవుతున్న భవనాలు
- తుదిదశలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు
- గేటెడ్ కమ్యూనిటీ తరహాలో సకల సదుపాయాలు
- మంత్రుల కోసం 35 అత్యాధునిక బంగ్లాలు



**అమరావతి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజూ అమరావతి అనే పేరు వినబడుతూనే ఉంది. అభివృద్ధి పనుల్లోనూ వేగం పెరిగింది. దశల వారీగా అక్కడి భవనాల నిర్మాణం పూర్తవుతోంది. అమరావతి కేంద్రంగా పరిపాలన సాగాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రతినిధులకు ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేయాలని భావించింది ప్రభుత్వం. తగ్గట్టుగానే అత్యాధునిక సౌకర్యాలతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల నిర్మాణం పూర్తైంది. వర్షాకాల సమావేశాల నాటికి కేటాయింపులు జరిగేలా కసరత్తు ప్రారంభమైంది. ఇవి ఒక్కటే కాదు. ఐఏఎస్? అధికారుల నివాస సముదాయాల నిర్మాణ పనులూ జోరుమీదున్నాయి. మంత్రుల నివాసాల నిర్మాణమూ జరుగుతున్నా ఇవి పూర్తి కావడానికి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. మొత్తంగా చూస్తే అమరావతి కొత్త కళ సంతరించుకుంటోంది. మరి ఈ నిర్మాణాలు ఎలా ఉన్నాయి? ఏ విధంగా ఇళ్లు నిర్మిస్తున్నారు? అనే విశేషాలు వివరంగా చూద్దాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత - మిగతా 3లో



## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్

కేరళ సీఎల్పీ నేతగా సతీశన్‌ను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం

11 రోజుల మథనం తర్వాత సీఎం పేరు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం

# వారానికి ఒకరోజు నో వెహికల్ డే

-మొదటిపేజీ తరువాయి

శుద్ధ ఇంధన ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణపై మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కీలక ప్రాజెక్టులకు కేబినెట్ పచ్చజెండా: తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్, విశాఖలో 1 లక్ష కోట్ల రూపాయలతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు, సత్యసాయి జిల్లాలో 51 వేల కోట్ల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్, కడపలో 12 వేల కోట్ల రూపాయలతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ వంటి కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రివర్గం పచ్చజెండా ఉంపింది. 39 వేల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్? సిగ్నల్ ఇచ్చింది. పీపీపీ మోడల్‌లో కర్నూలు విమానాశ్రయం అభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ, అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందం నియామకం వంటి అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సాగునీటి కాలువల విస్తరణ, రహదారులు, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టేలా చర్యలు తీసుకోనుంది.

### కృతజ్ఞత చాటే సమయం వచ్చింది

నాదేశం - నా బాధ్యత పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రివర్గంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మంత్రులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పర్యటనలలోనూ మంత్రులు కాస్ట్ కటింగ్ పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల టెంపరేచర్‌ను 24 నుంచి 26 మధ్య నడపాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని సూచించారు. దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. దేశం మనకెంతో ఇచ్చిందని ఆ కృతజ్ఞత చాటే సమయంగా ప్రస్తుత పరిస్థితిని చూడాలని వ్యాఖ్యానించారు.



సమయం తీసుకుని ప్రకటన చేద్దాం: పొదుపు చర్యలు ఒక్కసారిగా ప్రజల్ని భయపెట్టేవిధంగా కాకుండా దశల వారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పవన్ సూచనలకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ప్రతీ నిర్ణయానికి 48గంటల ముందు ప్రజల్ని సన్నద్ధం చేసి సమయం తీసుకుని ప్రకటన చేద్దామని సీఎం అన్నారు. తమ తమ శాఖల పరిధిలో పొదుపు చర్యలు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలపై అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాలని కార్యదర్శులకు ఆదేశించారు.

రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్?మెంట్ ప్లాన్ కింద లక్ష కోట్ల ఖర్చు ప్రణాళికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక్క ఏపీ లోనే 11.5 లక్షలకుపైగా బాధితులు ఉంటే 8 రాష్ట్రాల్లో దాదాపు 20 లక్షల మంది బాధితులు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో సీఐడీ పెద్దలు సైతం అగ్రిగోల్డ్ సొమ్ము తిన్నారని చంద్రబాబు మండిపడ్డారు.

సైకిళ్ల వాడకం పెంచాలి: భేటీ అనంతరం మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ సూర్య ఘర్ కనెక్షన్లు పెంచాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కాలుష్యకారక వాహనాలు వీలైనంత తగ్గించాలని సీఎం కోరారని పంటలకు ఎరువులు, రసాయనాల వినియోగం తగ్గించాలని చెప్పారని అన్నారు. సైకిళ్ల వాడకం పెంచాలని, పాదయాత్రగా వెళ్లాలని ఇంక ఈవీ వాహనాలు వాడేవారిని ప్రోత్సహించాలని సీఎం చెప్పినట్లు మంత్రి వెల్లడించారు యూనివర్సిటీలు ఆన్‌లైన్ తరగతులు పెంచాలని ప్రభుత్వ సంస్థల్లోనూ వర్క్ ఫ్రమ్ హోంను పరిశీలించాలని చెప్పినట్లు పార్ధసారథి వివరించారు.

"ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం కోరారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చు."- పార్ధసారథి, మంత్రి

# 'గ్రేటర్' నగరాలుగా విజయవాడ, తిరుపతి

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ, తిరుపతి గ్రేటర్ ప్రతిపాదనలకు కదలిక వచ్చింది. రెండు చోట్ల ప్రాంతాల పరిధిలోని 10 మండలాల్లో 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీని ఫలితంగా వాటి విస్తీర్ణం పెరగనుంది. అదే విధంగా 2 మున్సిపల్ కార్పొరేషన్లు గ్రేటర్?గా అవతరించనున్నాయి. మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్?లో 64 పంచాయతీలను విలీనం చేసేందుకు ప్రతిపాదనలు ఇప్పటికే తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం జనగణన ప్రక్రియ ముగిసేలోపే ఈ 3 నగరాలకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ పూర్తి చేయాలని పురపాలకశాఖను ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి గ్రేటర్?పై కార్పొరేషన్ల ఏర్పాటుపై నిర్ణయం ఇంతకు ముందే తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, జనాభా గణన కారణంగా ఆ అంశం వాయిదా పడింది.

### నిధుల కొరతతో జరగని అభివృద్ధి

విజయవాడ చుట్టూ ఉన్న 6 మండలాల్లో 75 పంచాయతీలను నగరపాలక సంస్థలో విలీనం చేయాలన్న ప్రతిపాదనలపై 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలోనే అప్పటి నగరపాలక సంస్థ పాలక వర్గం తీర్మానం చేసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆ ప్రతిపాదనలను పక్కన పెట్టారు. గ్రేటర్ నగరపాలక సంస్థ ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వం నుంచి పలు పథకాల కింద నగరాభివృద్ధికి నిధులు రానున్నాయి. జక్కంపూడి, గొల్లపూడి, కానూరు, పోరంకి, తాడిగడప, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి వంటివి ఇప్పటికే విజయవాడ నగర విస్తరణలో పూర్తిగా కలిసిపోయాయి. ఇవి మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు కావడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు.

తిరుపతి నగరపాలక సంస్థ విషయానికి వస్తే తిరుపతి గ్రామీణం, రేణిగుంట, చంద్రగిరి మండలాల పరిధిలో ఉన్న 63 గ్రామ పంచాయతీలను కార్పొరేషన్?లో విలీనం చేయాలని ప్రతిపాదన ఉంది. ఈ మేరకు పాలకవర్గం ఇప్పటికే తీర్మానం చేసింది. మంగళం, అవిలాల వంటి ప్రాంతాలు భౌగోళికంగా తిరుపతి నగరంలో కలిసే ఉన్నప్పటికీ, అవి ఇంకా పంచాయతీలే కావడంతో నిధుల కొరత కారణంగా అభివృద్ధికి నోచడం లేదు. నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలన్నది ఆలోచన.

ఒకప్పుడు విలీనమై అభివృద్ధి చెందినవే: ఈ ప్రతిపాదన ప్రకారం గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని 64 గ్రామ పంచాయతీలను విలీనం చేయనున్నారు. వీటిలో 60 శాతం పంచాయతీలు ఇప్పటికే నగర పరిధిలోకి కలిసిపోయాయి. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా మరింత అభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహా నగరంలో చుట్టూ ఉన్న పంచాయతీలను విలీనం చేయడం అత్యావశ్యమని ఆ ప్రాంత స్థానిక ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారు. ఇదే విధంగా అనకాపల్లి, భీమునిపట్నం, గాజువాక పురపాలక సంఘాలు గ్రేటర్ విశాఖలో ఒకప్పుడు విలీనమై అభివృద్ధి చెందినవే.

విజయవాడ, తిరుపతి, విశాఖ నగరాల్లో పంచాయతీలు విలీనమైతే విస్తీర్ణం గణనీయంగా పెరగనుంది. విజయవాడలో 75 పంచాయతీలు కలిస్తే, ప్రస్తుతం ఉన్న 61.88 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం 661.79 చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. తిరుపతిలో 63 పంచాయతీల విలీనంతో 30.17 చదరపు కిలోమీటర్ల నుంచి 283.80 చదరపు కిలోమీటర్లకు విస్తరణ జరుగుతుంది. విశాఖలో 64 పంచాయతీలు చేర్చితే 635 చదరపు కిలోమీటర్ల నుంచి 740.24 చదరపు కిలోమీటర్లకు విస్తీర్ణం పెరిగి మహానగర రూపం మరింత బలపడనుంది.

# వర్క్ ఫ్రమ్ హోమ్ రియాల్టీ

**తిరుపతి :** పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనదేశంలోనూ కనిపిస్తోంది. అందుకే ముందస్తు సన్నాహంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు సూచనలు చేశారు. ఇందన వినియోగాన్ని తగ్గించాలని, సొంత వాహనాలకు బదులు కార్ పూలింగ్, ప్రభుత్వ రవాణా వ్యవస్థలను ఉపయోగించుకోవాలని.. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని.. ఇలా పలు రకాల సూచనలు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే ప్రధాని సూచనలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఎనిమిది అంశాలను పాటించాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఒక కార్యాచరణ ప్రకటించనున్నట్లు చెప్పారు. వర్క్ ఫ్రం హోం విధానంపై మాట్లాడారు సీఎం చంద్రబాబు.కరోనా వచ్చిన తరువాత వర్క్ ఫ్రం హోం అనేది వెలుగులోకి వచ్చింది. కంపెనీలు ఆర్థిక భారం నుంచి తప్పించుకునేందుకు.. కోవిడ్ వ్యాప్తి నియంత్రణకు గాను అప్పట్లో వర్క్ ఫ్రం హోం అమలు చేశారు. అయితే ఇప్పటికీ వర్క్ ఫ్రం హోం అమలవుతూనే ఉంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వర్క్ ఫ్రం హోం అంటూ ఒక సర్వే చేపట్టింది. ఇంట్లో ఉండి ఉపాధి పొందేందుకు వీలుగా ఈ సర్వే సాగింది. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్క్ ఫ్రం హోం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని చూసింది. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 8 అంశాల్లో పొదుపు పాటించాలని పిలుపునివ్వడంతో.. వర్క్ ఫ్రం హోం ను పక్కాగా అమలు చేయాలని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. గజగదానిపై కీలక వ్యాఖ్యలు చేశారు.వర్క్ ఫ్రం హోం అనేది రియాలిటీ. ఇంటి నుంచి ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి ఉంటుంది. దీనికి ఎంతగానో ప్రోత్సాహం అందిస్తామని సీఎం చంద్రబాబు చెప్పడం విశేషం. ప్రభుత్వంలోనూ ఈ తరహా విధానం తెస్తామని.. తద్వారా దుబారా ఖర్చును తగ్గిస్తామన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు హోంమంత్రి అమిత్ షా తమ కాన్వాయ్ వాహన శ్రేణిని తగ్గించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా సెక్యూరిటీ తగ్గించుకునే పనిలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ప్రపంచ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే కంటే మన దేశంతో పాటు సొంత రాష్ట్రాల్లో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. విదేశీ పర్యటనలకు వెళ్ళొద్దని ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే విషయాన్ని చెబుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా పొదుపు మంత్రం పై కీలక సూచనలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరల నేపథ్యంలో కేంద్రం పొదుపు, మితమైన వినియోగం కోసం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అయినప్పటికీ ఎలక్ట్రానిక్స్ దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు విధించే ప్రణాళికలు లేవని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. తయారీ, ఎగుమతులు, డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణతో సహా ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదక రంగాలలో ఎలక్ట్రానిక్స్ దిగుమతులు కీలక పాత్ర పోషిస్తూనే ఉన్నాయని అధికారులు తెలిపారు.

పెరుగుతున్న ప్రపంచ మెమరీ చిప్ ధరలు సమీప భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ దిగుమతుల విలువను పెంచవచ్చని, అదే సమయంలో భారతదేశంలో కొనసాగుతున్న డేటా సెంటర్ల నిర్మాణం, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ఏఐ (ఎఐ) సర్వర్లు అత్యవసరంగా అవసరమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎలక్ట్రానిక్స్ దిగుమతులు 116.17 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.కాగా సాధ్యమైన చోటల్లా ఉద్యోగులను రిమోట్‌గా పని చేయడానికి అనుమతించాలని ఈ మేరకు ఐటీ, ఐటీ ఆధారిత సేవల కంపెనీలకు సలహా ఇవ్వాలని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖను నూతన సమాచార సాంకేతిక ఉద్యోగుల సెనేట్ (నైట్స్) కోరింది. ఇంధనాన్ని ఆదా చేయాలని, అనవసర ప్రయాణాలను తగ్గించాలని ప్రధాని ఇచ్చిన పిలుపునకు ఈ చర్య అనుగుణంగా ఉంటుందని ఆ సంఘం పేర్కొంది.

ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు పొదుపు..

ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ బహిరంగ సభలో మాట్లాడుతూ పొదుపు చర్యల గురించి ప్రస్తావించారు. దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించడానికి, పెరుగుతున్న ప్రపంచ చమురు ధరల నుండి ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి, దిగుమతి చేసుకున్న పెట్రోలియం ఉత్పత్తులను తెలివిగా ఉపయోగించాలని పౌరులను కోరారు ప్రధాని మోదీ. ఇందులో భాగంగా వర్క్-ఫ్రమ్-హోమ్ ఏర్పాట్లు, వర్చువల్ సమావేశాలు, ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లతో సహా కోవిడ్ రోజుల నాటి అనేక పద్ధతులను పునరుద్ధరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అలాగే ప్రజా రవాణా (పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్), కార్-పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, రైలు సరుకు రవాణ వినియోగాన్ని ప్రోత్సహించారు.

## 'సమయపాలన పాటించరా?'

సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్?ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. 'సమాచారం ఇవ్వలేదా' అంటూ ప్రశ్న: ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి 'సమాచారం సరిగ్గా ఇవ్వలేదా' అని విజయానంద్‌ను ప్రశ్నించారు. సమాచారం ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.

### వివరణ తీసుకుని చర్యలు

సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని హెచ్చరించారు.

## వేగంగా మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు

-మొదటిపేజీ తరువాయి

నిర్ణీత గడువులోగా అమరావతిలో నిర్మాణాల పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. దానికి తగ్గట్టుగానే పనులు జరుగుతున్నాయి. అమరావతి కేంద్రంగా చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్స్ నిర్మాణం పూర్తై తుదిదశకు చేరుకుంది. వీటిని ఈ నెలలోనే సాధారణ పరిపాలన శాఖకు అప్పగించనున్నారు. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ఆస్పత్రి సౌకర్యాలు, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవనాలకు సంబంధించిన ఎక్స్‌టీరియర్ పనులు ఇప్పటికే పూర్తి కాగా, ఇంటీరియర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ భవనాలు అప్పగించే ప్రక్రియ పూర్తయితే, రానున్న అసెంబ్లీ సమావేశాల నాటికి అన్ని పార్టీల నాయకులకు ఇక్కడే వసతి కల్పించనున్నారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులు రాజధానిలో అందుబాటులో ఉండి కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి వీలవుతుంది.

ఈ నివాస ప్రాంతాలను అత్యాధునిక గేటెడ్ కమ్యూనిటీ తరహాలో తీర్చిదిద్దారు. నివాసాలతో పాటు పిల్లల ఆడుకునే స్థలాలు, బాస్కెట్ బాల్ కోర్టులు, వినోద కేంద్రాల వంటి సౌకర్యాలు ఉన్నాయి. భవనాల చుట్టూ ఉన్న రహదారులు, ఫుట్ పాత్‌లు, గ్రీన్ బెల్ట్, గార్డెన్ ఏరియాల అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సరఫరా వంటి కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంది.

"అధికారుల కోసం 4,026 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. అందులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12 టవర్లు దాదాపు పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలవి అయితే ఒక వారంలో హ్యాండ్?ఓవర్? చేస్తామన్నారు. ఎమ్మెల్సీలవి కూడా 15 నుంచి 20 రోజుల్లో హ్యాండ్‌ఓవర్? చేస్తారు. ఐఏఎస్?, ఐపీఎస్ ఆఫీసర్లు, మంత్రుల బంగ్లాలు ఫైనల్ స్టేజ్?లో ఉన్నాయి" ఇక అమరావతిలో మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగంగా, మంత్రుల కోసం నిర్మితమవుతున్న 35 బంగ్లాలు ఆధునిక మౌలిక సదుపాయాలతో సిద్ధమవుతున్నాయి. మొత్తం 26.09 ఎకరాల విస్తీర్ణంలో, +o1 తరహాలో 35 అత్యాధునిక బంగ్లాలు నిర్మిస్తున్నారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే ఓ బంగ్లా నిర్మాణం పూర్తైంది.

### త్వరలోనే అధికారుల క్వార్టర్స్ సిద్ధం

రానున్న మూడేళ్లలో రాజధాని తొలిదశ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రకాల వసతులతో ఒక రూపు వస్తుందని అంచనా. తరస్త్రవాత ప్రభుత్వ కార్యకలాపాలు మొదలవుతాయి. ఈ క్రమంలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్వార్టర్స్ కూడా అతి త్వరలోనే సిద్ధం కానున్నాయి. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు ఉన్న ఉద్యోగుల కోసం నిర్మించిన టవర్లను ఈ ఏడాదిలోనే దశలవారీగా పూర్తి చేసి జీఏడీకి అప్పగించనున్నారు. ఈ భవనాల్లో చాలా వరకు 2018-19 కాలంలోనే అధిక శాతం పనులు పూర్తయ్యాయి. పెండింగ్‌లో ఉన్న మిగతా పనులన్నింటినీ ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. దీనివల్ల వివిధ స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది అమరావతిలో బస చేయడానికి అవసరమైన వసతులు కలుగుతాయి.

## బ్యాక్‌లాగ్‌లు తగ్గించాలి

రాష్ట్రంలో వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో నెలకొన్న నిరీక్షణ జాబితాలను (బ్యాక్‌లాగ్‌లు) తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా తెనాలి నుంచి బుధవారం వివిధ జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గ్యాస్ పంపిణీ పరిస్థితిపై సమీక్షించారు.

### గ్రామీణ ప్రాంతాల్లో భారీ పెండింగ్

గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల పరిధిలో ఒక్కోచోట 5 వేలకుపైగా సిలిండర్ల డెలివరీలు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు, ఏలూరు, పశ్చిమగోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందన్నారు. గ్యాస్ సరఫరాలో జాప్యం చేస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### నిర్లక్ష్య డీలర్లపై కఠిన చర్యలు

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గ్యాస్ డీలర్లను సస్పెండ్ చేయడంలో వెనుకాడొద్దని అధికారులకు సూచించారు. అవసరమైతే కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. తగినన్ని ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నప్పటికీ బ్యాక్‌లాగ్‌లు కొనసాగడం సమంజసం కాదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### ఐదు రోజుల్లోనే డెలివరీ లక్ష్యం

ఈ నెల 16 నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ బుక్ చేసిన ఐదు రోజుల్లోపే వినియోగదారులకు సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పెట్రోల్ బంకులపై నిత్య పర్యవేక్షణ కొనసాగించాలని, బల్క్ విక్రయాలపై నిఘా మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ పర్యవేక్షణలో నిర్లక్ష్యం వద్దన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై హెచ్చరిక : సామాజిక మాధ్యమాల్లో అనవసర భయాందోళనలు సృష్టించే వారిపై పోలీసుల సహకారంతో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజల్లో అపోహలు రేకెత్తించే ప్రచారాలను అరికట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

### పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక టాస్క్‌ఫోర్సులు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచి బియ్యం అక్రమంగా తరలిపోతోందన్న సమాచారం ఉందని పేర్కొన్నారు. బాధ్యులపై 6ఏ కేసులతో పాటు పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని జిల్లాల్లో నాణ్యతలేని రేషన్ సరుకులు పంపిణీ అవుతున్నాయన్న ఫిర్యాదులపై సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. కొత్త ఎస్ఈసీ అనిల్ కుమార్ పునేఠా నిర్వహించిన సమీక్షా సమావేశం రాష్ట్రంలో ఎన్నికల వేడిని ఒక్కసారిగా పెంచింది. వచ్చే మూడు నెలల కాలంలో పెండింగ్‌లో ఉన్న పంచాయతీ, పరిషత్ , మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏకపక్ష ఎన్నికల ఆరోపణల కారణంగా , ఈసారి అత్యంత పారదర్శకంగా ఎన్నికలు జరపాలని యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది.స్థానిక ఎన్నికల నిర్వహణ కూటమి ప్రభుత్వానికి అంత సులభం కాదు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అద్భుత విజయం సాధించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ఇప్పుడు అతిపెద్ద సవాల్‌గా మారింది.

# భక్తిశ్రద్ధలతో శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

## - ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు

## - ఆలయ అభివృద్ధికి సహకరించండి



పులివెందుల కదిలించే వార్త మే 14

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి


ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోవులను గోశాలలకు తరలించండి .

## - భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.




వేంపల్లె కదిలించే వార్త మే 14 వేంపల్లె పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు ట్రాఫిక్ కు అంతరాయం కలుగజేస్తున్నగోవులను గోశాలలకు తరలించాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.ఈ మేరకు గురువారం నాడు వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏమి రెడ్డి నాగభూషన్ రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు వేసే చెత్తచెదారం తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు తిని అరిగించుకునే శక్తి లేక మృత్యువాతపడుతున్నాయని అన్నారు.గోవులలో సకల దేవతలు కొలువై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు.అలాంటి శాస్త్రాలను హిందూ సమాజం పాటిస్తూ వస్తోందని అన్నారు. గో హత్య మహా పాతకం అని, గోవుల అక్రమ రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఏ ప్రాంతంలో కూడా గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటి పనులు చేయకూడదనే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.సదరు ఆదేశాలు పట్టణంలో అమలు పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. హిందువుల మనోభావాలను గౌరవించాలని అధికారులను కోరామన్నారు. గోవధ లాంటి చర్యలకు ఎవరూ పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ బిజెపి నాయకులు మునగల చంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు


Kadapa Dist., District Spokesperson Cell: +91- 9885735698
D.No. 13/384-B, Priya Thota, Vempalli (V&M), Kadapa Dist., Andhra Pradesh - 516 329. Email : galihari113@gmail.com
DATE : 14-05-2026

### రఘురామకృష్ణరాజు సేవలు ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకం

#### - డిప్యూటీ స్పీకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల కదిలించే వార్త మే 14 ప్రజా జీవితంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సేవలు ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ ,ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామ కృష్ణరాజు పుట్టినరోజు పురస్కరించుకొని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి రఘురామకృష్ణరాజుని మర్యాదపూర్వకంగా కలిసి కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో వారు అందిస్తున్న సేవలు, మార్గదర్శకత్వం ఎంతో స్ఫూర్తిదాయకం అని వారు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా జీవితంలో మరింత రాణించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని బీటెక్ రవి ఆకాంక్షించారు

# బాడీ ఫ్రీజర్స్ నిల్వకు నూతన భవనాన్ని ప్రారంభించిన మానవతా కుటుంబ సభ్యులు.

## - మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్.యోగేశ్వర్ బాబు




వేంపల్లె కదిలించే వార్త మే 14

రాజీవ్ నగర్ కాలనీ లో దాతల సహకారంతో బాడీ ఫ్రీజర్స్ నిల్వ ఉంచడానికి ఏర్పాటు చేసిన నూతన భవనాన్ని గురువారం మధ్యాహ్నం ప్రారంభించడం జరిగిందన్నారు. రాజీవ్ నగర్ కాలనీ లో దాతల సహకారంతో బాడీ ఫ్రీజర్స్ నిల్వ ఉంచడానికి ఏర్పాటు చేసిన నూతన భవనాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల అనుకోకుండా గురువారం మధ్యాహ్నం 3 : 30 గంటలకు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చక్రపాణి రెడ్డి, టీచర్ కవి వరప్రసాద్, డాక్టర్ రంగయ్య, గంగయ్య, చల్ల బాలాజీ సుభాష్, సుబ్బయ్య,రాజు పసుపులేటి సుబ్బయ్య, లెక్చులర్ రాముని రెడ్డి పాల్గొన్నారు.

# బీసీలను,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలను ప్రభుత్వ ఆదుకోవాలి.

## - మంత్రి సవిత ను కలిసిన వేంపల్లె మండల నాయకులు.





వేంపల్లె కదిలించే వార్త మే 14 వేంపల్లె మండలానికి సంబంధించిన గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు,బీసీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు ప్రభుత్వం సహాయం మరింత చేరే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను వారి నివాసంలో కలవడం జరిగిందని తెలిపారు.అలాగే మండలానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి, మహమ్మద్,రాజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మంత్రం మహానాడుకు వర్తించదా? తులసిరెడ్డి సూటి ప్రశ్న.

వేంపల్లె కదిలించే వార్త మే 14

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లిస్తున్న పొదుపు మంత్రం టిడిపి మహానాడుకు వర్తించదా? అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి చంద్రబాబును,టిడిపి నాయకులను సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27,28, 29 తేదీలలో నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడు ను నిర్వహిస్తోందని అన్నారు.27,28 తేదీలలో 20వేల మంది తో ప్రతినిధుల సభ,29వ తేదీన 7 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని టిడిపి నిర్ణయించడం జరిగింది . అందుకు తగ్గట్టుగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ మహానాడు ను అత్యంత వైభవంగా, ప్రతిష్టాత్మకంగా, టిడిపి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలని టిడిపి నేతలు నిర్ణయించారు.ఇది దుబారా కాదా? అని తులసి రెడ్డి ప్రశ్నించారు. ఒకవైపు పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని ప్రధానమంత్రి మోడీ పొదుపు మంత్రం వల్లిస్తూ ఉంటే, మరొకవైపు చంద్రబాబు,టిడిపి నాయకులు మహానాడు కోసం పెట్రోల్,డీజిల్ వినియోగాన్ని విచ్చలవిడిగా పెంచడం భావ్యమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు.చంద్రబాబు, టీడీపీ నాయకులు దీనికి సమాధానం చెప్పాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

### కనీస మద్దతు ధర ప్రకటిస్తానే సరిపోతుందా

2026 – 27 ఖరీఫ్ కాలానికి సంబంధించి 14 పంటలకు కేంద్ర ప్రభుత్వం నిన్నటి రోజు కనీస మద్దతు ధరను ప్రకటించడం జరిగింది. మొక్కజొన్నకు క్వింటాలుకు కంటి తుడుపు చర్యగా కేవలం పది రూపాయలు మాత్రమే పెంచడం జరిగింది. అలాగే పెసలకు పిల్లికి బిచ్చం వేసినట్లు క్వింటాలకు 12 రూపాయలు మాత్రమే పెంచడం జరిగింది. రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి అంతటితో తన పని అయిపోయినట్లు కేంద్ర ప్రభుత్వము చేతులు దులుపుకుంటూ ఉండడం దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతుకు లభించనప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధరకు కొనాలి.అప్పుడే ప్రకటించిన కనీస మద్దతు ధరకు సార్థకం ఉంటుంది,లేకపోతే ప్రకటించి ప్రయోజనం ఏమిటి? అని తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. గత రబీ సీజన్లో జొన్నకు కనీస మద్దతు ధరగా క్వింటాలకు 3699రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది . కానీ మార్కెట్లో రైతులు వ్యాపారస్తులకు క్వింటాలుకు రు 2400 కు అమ్ముకున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.రైతుల వద్ద నుండి కొనలేదు.అదేవిధంగా గత రబీ సీజన్లో కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధర 2400 రూపాయలుగా ప్రకటించింది.కానీ మార్కెట్లో రైతుల వద్ద నుండి వ్యాపారస్తులు క్వింటాలకు పదహారు వందల రూపాయలకే కొనుగోలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులను ఆదుకోలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం గత రబీ సీజన్లో బుడ్డ శనిగకు క్వింటాలకు కనీస మద్దతు ధరను 5875 రూపాయలకు ప్రకటించింది.




కానీ మార్కెట్లో వ్యాపారస్తులు రైతుల వద్ద నుండి క్వింటాలు బుడ్డ శనిగను రు 4600కి కొనుగోలు చేశారు. దీన్ని బట్టి చూస్తే కనీస మద్దతు ధర ప్రకటిస్తానే సరిపోదు.కనీస మద్దతుధర లభించనప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరకు కొంటేనే రైతుకు ఉపయోగం,కనీస మద్దతు ధరను ప్రకటించినందుకు సార్థకం ఉంటుందని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

# పులివెందుల మార్కెట్ యార్డులో చోరీ

పులివెందుల కదిలించే వార్త మే 14

పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న రూమ్ నెంబర్ 2 వెంకటేశ్వర మండిలో బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న 30వేల నగదును దోచుకెళ్లినట్లు మండి యజమాని రమణారెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డ్ లో అర్ధరాత్రి కూడా చీనా కాయలు అన్లోడ్ చేస్తుంటారు. మండీలకు తాళాలు కూడా వేయకపోవడంతో మండీలో ఉన్న బీరువాను రాడ్ల సహాయంతో పగలకొట్టి బీరువాలో ఉన్న 30వేల నగదును దుండగులు దోచుకెళ్లారు. తెల్లవారు జామున చోరీ జరిగిన సంఘటన తెలుసుకొని మండి యజమాని రమణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తెలిసిన వ్యక్తుల చేసిన పనే అని కొందరు వ్యాపారస్తులు అంటున్నారు ఏదేమైనాప్పటికీ విచారణలో తెలియాల్సి ఉంది.



# నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

## - మున్సిపల్ కమిషనర్ ను కోరిన తెదేపా నాయకులు

పులివెందుల కదిలించే వార్త మే 14 పులివెందుల మున్సిపల్ పరిధిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంత కాలం నుండో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ ఎన్టీఆర్ కి పులివెందుల ప్రాంతాల్లో చాలా మంది అభిమానులు ఉండటం అందరికీ తెలిసిన విషయమేనని ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటుతో ప్రజల్లో ఇటు టీడీపీ పార్టీ క్యాడర్లో మరియు అభిమానులు సంతోషపడే విధంగా త్వరలో నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో మున్సిపల్ కమీషనరతో చర్చించి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలు పరిశీలన చేయడం జరిగింది.ఈ కార్యక్రంలో స్టేట్ ఉర్దూ డైరెక్టర్ మహబూబ్ బాషా,అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి,మల్లుకుంట్ల గంగాధర్ రెడ్డి,బీజేపీ లక్ష్మయ్య,వేంకటేశ్వర రెడ్డి ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నీట్ స్కామ్లలకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి :

## - ఏ. ఐ. యస్. బి. కన్వీనర్ జయవర్ధన్ డిమాండ్


కడప మే 14 కదిలించే వార్త పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో మే 3, 2026న జరిగిన నీట్ యూజీ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టిఏ ప్రకటించడం సిగ్గు చేటు అని, దీనికి బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ. ఐ. యస్. బి. కన్వీనర్ జయవర్ధన్ డిమాండ్ చేశారు.గురువారం కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ జయవర్ధన్ మాట్లాడుతూగత సంవత్సరం కూడా నీట్ పరీక్ష పత్రం లీక్ కారణంతో నీట్ పరీక్ష రద్దు అయిన విషయం తెలిసిందె అని, మళ్లీ ఈ సంవత్సరం కూడా నీట్ స్కామ్ బయటపడటం ప్రభుత్వం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని వారు వాపోయారు.పదేపదే పునరావృతమవుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, జాతీయ పరీక్షా సంస్థ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని వారు ఆవేదన చేశారు.ఆ గెస్ పేపర్లోని 100కు పైగా ప్రశ్నలు అసలు పరీక్షలో వచ్చినట్లు దర్యాప్తులో బయటపడడం,అదేవిధంగా గత సంవత్సరం మాదిరిగానే లీకైన ప్రశ్నాపత్రాలను రూ.30 వేల నుంచి రూ.20 లక్షల వరకు విక్రయించినట్లు వారు ఆరోపించారు.నీట్ స్కామ్ల వల్ల ముఖ్యంగా లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.గత కొన్ని




సంవత్సరాలుగా జరుగుతున్న నీట్ స్కామ్లపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పదేపదే జరుగుతున్న ఈ స్కామ్లను పూర్తిగా అరికట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్టిఏను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే వైద్య ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, సుశాంత్, ఉదయ్ భాస్కర్,మస్తాన్, గోపాల్ రెడ్డి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త మే 14

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు ఈ మేరకు వేంపల్లి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వ్యక్తిత్వ, వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, చిత్రలేఖనం, హస్తకళలు, చెస్, క్యారమ్స్, వ్యాసరచన వంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ మేదోశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వనజ కుమారి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ నాయకులు మునగల చంద్ర రాము తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉచిత ఛాతీ ఎక్సేరే శిబిరం.



వేంపల్లె కదిలించే వార్త మే 14

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత ఛాతీ ఎక్సేరే శిబిరం ఏర్పాటు చేసినట్లు తాళ్లపల్లె వైద్య సిబ్బంది ఫకృద్దీన్ తెలిపారు. టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఫైజ్ - 1 కింద వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఛాతీ ఎక్సేరేను తీస్తున్నట్లు తెలిపారు. ఛాతీ ఎక్సేరే కోసం వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వెంట తెచ్చుకోవాలని కోరారు. వేంపల్లెలోని హైరిస్క్ ప్రాంతాలైన 1,3,4,5, 6,7 గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్క రోజు మాత్రమే ఉచితం ఛాతీకి ఎక్సేరే తీయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇడుపులపాయి ప్రాంతంలో 16న, అలిరెడ్డిపల్లెలో 18 తేదిన ఉచిత ఛాతీ ఎక్సేరే శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేప పుల్ల ఎందుకు వేసుకునేవారు



వేపచెట్టు ఒకప్పుడు మన జీవన విధానంలో భాగంగా ఉండేది మన పెద్దలు వేపచెట్టును ఎంతో పవిత్రంగా చూసేవారు.కేవలం చెట్టుగా కాదు... ఇంటి ఆరోగ్య రక్షకుడిగా ఉండేది మరియు సహజ క్రిమినాశకంగా భావించేవారు.అందుకే దాదాపు ప్రతి ఇంటి దగ్గర ఒక వేపచెట్టు ఉండేది.పాతకాలంలో ఎవరికైనా జ్వరాలు వచ్చినా...లేదా తల్లి (చికెన్‌పాక్స్ వంటి వ్యాధులు) వచ్చినప్పుడు...వేప ఆకులు ఇంటి దగ్గర కట్టేవారు, మంచం చుట్టూ పరచేవారు ఎందుకంటే వేపలో ఉండే సహజ గుణాలు వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయని మన పెద్దలు నమ్మేవారుఅలాగే ఉదయాన్నే వేప పుల్లతో పళ్ళు తోముకునే అలవాటు కూడా ఉండేది ఇప్పుడు బ్రష్‌లు, టూత్‌పేస్ట్‌లు ఉన్నా...అప్పట్లో వేప పుల్లనే సహజ బ్రష్‌గా ఉపయోగించేవారు.వేప పుల్లను నమిలితే దాని చివర చిన్న చిన్న తంతువులా మారుతుంది.అది పళ్ళ మధ్య శుభ్రం చేయడానికి ఉపయోగపడేది వేప పుల్లతో పళ్ళు తోముకుంటే చిగుళ్లు గట్టిగా ఉంటాయి,నోరు పరిశుభ్రంగా ఉంటుంది ,నోటి దుర్వాసన తగ్గుతుంది ఈరోజు శాస్త్రవేత్తలు పరిశోధించి వేపలో కొన్ని సహజ గుణాలు ఉండి నోటి పరిశుభ్రతకు సహాయపడతాయని చెబుతున్నారు....ఆశ్చర్యం ఏమిటంటే...అప్పట్లో పెద్ద టెక్నాలజీ లేదు...ల్యాబ్‌లు లేవు...మెడికల్ టెస్టులు లేవు...అయినా ప్రకృతిని గమనించి వేపలో ఉన్న అద్భుతమైన గుణాలను మన పూర్వీకులు గుర్తించారు ప్రకృతిని ప్రేమించడం...ప్రకృతితో జీవించడం...అదే మన పాతకాలపు అసలైన ఆరోగ్య రహస్యం ?? ఈరోజు మీ పిల్లలకు: వేపచెట్టు గొప్పతనం వేప పుల్ల ఉపయోగాలు ప్రకృతి విలువ మన పూర్వీకుల జ్ఞానం గురించి తప్పకుండా చెప్పండి

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ..





పుట్టపర్తి, కదిలించే వార్త, మే 14 :

పుట్టపర్తి ఎయిర్పోర్ట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పర్యటన సందర్భంగా గురువారం పుట్టపర్తి ఎయిర్పోర్ట్లో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పార్నపల్లి రోడ్డు సర్కిల్ ను వాసవి సర్కిల్ ఏర్పాటుకు నిర్ణయం





**పులివెందుల కదిలించే వార్త మే 14**

పులివెందులలోని పార్నపల్లి రోడ్డు సర్కిల్ ను వాసవి సర్కిల్ గా ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న చర్యల గురించి మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ తో ఆర్యవైశ్య నాయకులు చర్చించారు. వివరాలలోకి వెళితే నిత్యం రద్దీగా ఉండే పార్నపల్లి బస్టాండ్ ను వాసవి సర్కిల్ గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ అనుమతించిన నేపథ్యంలో వాటికి సంబంధించి సాధ్యాసాధ్యాలను మరియు సెంటర్ ఏర్పాటు చర్యల గురించి ఆర్యవైశ్య సభ్యులు మున్సిపల్ కమిషనర్ తో గురువారం చర్చలు జరిపారు వాటిలో భాగంగానే ఆ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి విధివిధానాలను రూపొందించే ప్రయత్నం చేశారు.

# అర్బన్ టీడీపీ కార్యాలయంలో జోనల్ కో-ఆర్డినేటర్ కు ఘన స్వాగతం







**అనంతపురం, కదిలించే వార్త, మే 14** :ఇటీవల అనంతపురం జిల్లా పార్టీ జోనల్ కో ఆర్డినేటర్ దాచమర్ల సత్యకు ఘన స్వాగతం లభించింది. కోఆర్డినేటర్ హోదాలో తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నేపథ్యంలో అర్బన్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ఘన స్వాగతం పలికారు. ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఆయన నగరానికి వచ్చారు. కార్యకర్తల సభాస్థలిని ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, దాచమర్ల సత్య, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డితో కలసి పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయానికి దాచమర్ల సత్య రాగా కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. అనంతరం మంత్రి లోకేష్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను, కార్యకర్తల సమావేశానికి సంబంధించిన అంశాల గురించి చర్చించారు.

# ఘనంగా మంత్రి పయ్యావుల జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, సంబరాలు**

**- కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, అధ్యక్షుడు పూల నాగరాజు**





**అనంతపురం, కదిలించే వార్త, మే 14 :**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఈ వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు మంత్రి పయ్యావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆర్థిక శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్న నాయకుడు పయ్యావుల కేశవ్ అన్నారు. మంచి వాక్ చాతుర్యంతో పాటు ప్రతి అంశంపై ఆయనకు పట్టు ఉందన్నారు. ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించి.. రాష్ట్రంలో విశేషంగా సేవలందిస్తున్నారన్నారు. ఆయనకు దేవుడు మరింత శక్తి సామర్థ్యాలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరుకున్నారు.

## అనంతపురం పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు స్పష్టమైన హామీ ఇస్తారా? లేక మళ్లీ ఖాళీ మాటలతోనే సరిపెడతారా? : చంద్రశేఖర్ యాదవ్

**- ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన (10,700 కోట్లు) నిధులు ఇప్పటికీ ఎందుకు విడుదల చేయలేదు మంత్రి నారా లోకేష్ గారు?**

**- వేలాది మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువులు మానేస్తుంటే ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తోంది?**

**- ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నా, పరీక్షలకు అనుమతించకపోయినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?**

**- పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వానికి సమంజసమా?**

**- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, సంక్షేమ హాస్టళ్ల నిర్లక్ష్యంపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం**

**కార్పొరేట్ విద్యకి కొమ్ము కాస్తున్న కూటమి ప్రభుత్వం**

**- వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**


**అనంతపురం, కదిలించే వార్త, మే 14 :**

కరువు సీమగా పేరుగాంచిన రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులు ఆర్థిక, మానసిక ఒత్తిడులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం పర్యటన కి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సమస్యల గురించి నోరు మెదపాలని కోరారురాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు వేల కోట్ల రూపాయలకు చేరుకోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. కళాశాల ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే నిలిపివేసే కూలీలకి వెళ్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడం, పరీక్షలకు అనుమతించకపోవడం వంటి ఘటనలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకుని వెంటనే పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రంలోని అనేక సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.రాయలసీమలో కరువు పరిస్థితులు, కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, ఫీజుల భారం, నిరుద్యోగ భయం కారణంగా విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఎన్నికల ముందు విద్యా రంగ అభివృద్ధి, పేద విద్యార్థుల సంక్షేమం కోసం పెద్దఎత్తున హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలన్నీ విడుదల చేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల



అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎల్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కమల్ అమృత్ వాణి-135



సహృదయస్య మనుష్యస్య లోకో?యం కుటుంబవత్ ।
సంకుచితమనోభావః స్వయమేవ విభజ్యతే ॥
తాత్పర్యం.
విశాల హృదయం ఉన్నవాడు అందరినీ తనవారిగా భావిస్తాడు.
సంకుచిత మనస్తత్వం ఒంటరితనానికి దారి తీస్తుంది.ప్రేమ మనుషులను కలుపుతుంది.సహృదయం సమాజానికి శాంతిని ఇస్తుంది.మంచి మనసు గౌరవాన్ని తెస్తుంది.సానుభూతి బంధాలను బలపరుస్తుంది. విశాల దృక్పథం అభివృద్ధికి మార్గం.మానవత్వమే నిజమైన కుటుంబ బంధం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

**- బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి సందర్శనకు వెళ్తున్న లోకేష్‌కు బీజేపీ నాయకుల ఆత్మీయ ఆహ్వానం**

**- సంధి రెడ్డి శ్రీనివాసులు, హరీష్ బాబు ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు ఘన ఆహ్వానం**

**- మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు**

**- ధర్మవరం చేరుకున్న మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్డీఏ శ్రేణులు**






ధర్మవరం, కదిలించే వార్త, మే 14: శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ప్రముఖ ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ సందర్శించనున్న సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రి రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే సంస్థలను ప్రోత్సహించడం, ఆరోగ్య రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సాంకేతిక రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టపర్తి విమానాశయంలో నారా లోకేష్ బాబుకు ఘనంగా స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి .

**- నారా లోకేష్ కు పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,**







పుట్టపర్తి, కదిలించే వార్త, మే 14 :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు పాల్గొనడానికి పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు నారా లోకేష్ బాబు సత్యసాయి ,అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలోఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్, బీసీ చేనేత శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీలు పార్థసారథి , అంబికా లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్ దగ్గుపాటి వెంకటప్రసాద్ అమ్మినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి , జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు శేఖర్, బిజెపి విష్ణువర్ధన్ రెడ్డి,బిజెపి నాయకులు,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

# జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ'





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 14 :**

జిల్లా ప్రజల రక్షణే ధ్యేయంగా, నేరాల నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఖూూ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు బుధవారం రాత్రి 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలు మరియు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు. పలువురిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు.

అనుమానితుల తనిఖీ : అర్ధరాత్రి వేళ అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న వారిని విచారించి, సరైన కారణం లేని వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించి వేశారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచారు.

**బీట్ గస్తీ :** కాలనీల్లో మరియు వ్యాపార సముదాయాల వద్ద దొంగతనాలు జరగకుండా ఉండేందుకు పోలీసు బృందాలు నిరంతరం గస్తీ (ఘ్తీశీశ్రీశ్రీఅఅస్త్ర) నిర్వహించాయి. జిల్లా ఎస్పీ :'ప్రజలు ప్రశాంతంగా నిద్రపోయేలా ఈ ఆపరేషన్ నైట్ సేఫ్టీ నిరంతరం కొనసాగుతుంది. ప్రజలు పోలీసులకు సహకరించాలి. ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా వస్తువు కనిపిస్తే వెంటనే డయల్ '100'/112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి."శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో జిల్లాలోని ఆయా డీఎస్పీల పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి రక్షణ కవచంలా రాయలసీమ ప్రాజెక్టులు

**- రూ.15,803 కోట్లతోూవీజూ ప్రాజెక్టుకు పుట్టపర్తిలో శంకుస్థాపన**

**- డిఫెన్స్, డ్రోన్ రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ**

**- శుక్రవారం రక్షణ మంత్రితో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు**










**అమరావతి, కదిలించే వార్త, మే 14:** రాయలసీమ రతనాల సీమ... ఇది చరిత్ర. ఉద్యాన సీమ... ఇది వర్తమానం. రక్షణ సీమ... ఇది భవిష్యత్. ఇరిగేషన్, హార్టికల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ డెవలప్మెంట్ జర్నీలో మరో కీలక రంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశ రక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకతను చాటుకోనుంది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ూవీజూ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ–డీఆర్డీఓ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. రూ.15,803 కోట్లతో, 650 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి 5వ +వలవతీఘ్అశీఅ స్టెల్త్ మల్టీ–రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్. ఇందులో స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అత్యాధునిక ఏవియానిక్స్ వంటి హంగులతో యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు... టెస్టింగ్ కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అలాగే ఈ ప్రధాన ప్రాజెక్టుకు అనుబంధంగా వచ్చే ఇతర యూనిట్ల ద్వారా రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 400 ఎకరాలు కేటాయించింది. వీటితో పాటు కర్నూలు జిల్లాలో నిర్మిస్తోన్న 'డ్రోన్ సిటీ' ద్వారా భారతదేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ూవీజూ ప్రాజెక్టుతో పాటు డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ.4145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. వీటిల్లో మడకశిరలో రెండు ప్రాజెక్టులు, దొనకొండ, నెల్లూరుల్లో ఒక్కో ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మిగిలిన 8 డ్రోన్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లాలోని డ్రోన్ సిటీలో నిర్మాణాలు చేపట్టనున్నాయి.

### మరో 12 ప్రాజెక్టులకు శంకుస్థాపన...:

### డిఫెన్స్ ప్రాజెక్టులు

కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ -- రూ. 1430 కోట్ల పెట్టుబడి -- 565 మందికి ఉపాధి

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ -- రూ. 489 కోట్ల పెట్టుబడి -- 500 మందికి ఉపాధి

HFCL -- రూ. 1040 కోట్ల పెట్టుబడి -- 870 మందికి ఉపాధి

ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ -- రూ. 500 కోట్ల పెట్టుబడి -- 2050 మందికి ఉపాధి

### డ్రోన్ ప్రాజెక్టులు

అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- రూ. 34 కోట్ల పెట్టుబడి -- 52 మందికి ఉపాధి

డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- రూ. 255 కోట్ల పెట్టుబడి -- 850 మందికి ఉపాధి

డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్ -- రూ. 5 కోట్ల పెట్టుబడి -- 14 మందికి ఉపాధి

హెచ్ సి రోబోటిక్స్ -- రూ. 100 కోట్ల పెట్టుబడి -- 500 మందికి ఉపాధి

సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్ -- రూ. 68 కోట్ల పెట్టుబడి -- 45 మందికి ఉపాధి

ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్ -- రూ. 100 కోట్ల పెట్టుబడి -- 150 మందికి ఉపాధి

జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్ -- రూ. 114 కోట్ల పెట్టుబడి -- 350 మందికి ఉపాధి


లాట్రిక్ ఎయిరో స్పేస్ -- రూ. 10 కోట్ల పెట్టుబడి -- 125 మందికి ఉపాధి

### ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్...

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉదయం 08:15 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 09:45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 10:15 గంటలకు శంకుస్థాపన కార్యక్రమ వేదిక వద్దకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ూవీజూ ప్రాజెక్టుకు శంకుస్థాపనతో పాటు వివిధ డిఫెన్స్, డ్రోన్ ప్రాజెక్టులకు భూమి పూజను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం చంద్రబాబు చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 02:20 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు.

# సీఎం చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటనకు సర్వం సిద్ధం..

**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..**






**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 14 :**

– ఈనెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటనకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధం చేయడం జరిగింది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ూవీజూ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ–డీఆర్డీఓ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. రూ.15,803 కోట్లతో, 650 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తదితరులు పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు.

# పుట్టపర్తి -- ధర్మవరం -- అనంతపురంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ విస్తృత పర్యటన

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఎయిర్‌క్రాఫ్ట్ టెస్ట్ సెంటర్ శంకుస్థాపనకు హాజరుకానున్న మంత్రి సత్య కుమార్ యాదవ్
- పిఎంఏవై(PMAY) గృహాలను ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

APTIDCO అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్




ధర్మవరం, కదిలించే వార్త, మే 14:-- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గారు మే 15 మరియు 16 తేదీల్లో పుట్టపర్తి, ధర్మవరం మరియు అనంతపురం ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు, సమీక్షా సమావేశాలు మరియు బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ఉ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌కు నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ అభివృద్ధికి, సాంకేతిక రంగ ప్రోత్సాహానికి దోహదపడనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. తర్వాత సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు. అనంతరం సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని జచీదీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) కింద నూతనంగా నిర్మించిన గృహాలను మంత్రి ప్రారంభిస్తారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని మంత్రి కార్యాలయం పేర్కొంది. అదేవిధంగా శనివారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ాూ×ణజూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొంటారు. గృహ నిర్మాణ ప్రాజెక్టుల పురోగతి, ప్రజలకు అందుతున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం జిల్లా, మన్నిల గ్రామంలోని శ్రీ కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించే బీజేపీ ప్రశిక్షణా కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో మంత్రి సత్య కుమార్ యాదవ్, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల పురోగతి మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.

# ప్రజలు నిర్భయంగా నీటిని తాగండి -- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచన









గుంతకల్లు, కదిలించే వార్త, మే 14 : గుంతకల్ మున్సిపల్ రిజర్వాయర్‌ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పరిశీలించారు. నిన్న రిజర్వాయర్ రెండవ భాగంలో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నేపథ్యంలో నీరు పూర్తిగా కలుషితమైందని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా ప్రతినిధులతో కలిసి రిజర్వాయర్ వద్దకు చేరుకుని అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఎస్ ట్యాంక్‌లో పరిశుభ్రంగా ఉన్న భాగం నుండి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నీటిని పూర్తిగా శుభ్రపరిచి క్లోరినేషన్ నిర్వహించిన తర్వాతే ప్రజలకు అందిస్తున్నామని, ఎలాంటి అపోహలు నమ్మకుండా ప్రజలు ధైర్యంగా నీటిని తాగవచ్చని సూచించారు. అలాగే, ఈ ఘటనకు ఒక ప్రధాన కారణం గత ఐదు సంవత్సరాలుగా రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడమేనని పేర్కొన్నారు. చుట్టూ ముళ్ల పొదలు పెరగడంతో సెక్యూరిటీ సిబ్బందికి పర్యవేక్షణ కష్టంగా మారిందని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ ప్రాంతంలో చేపలు పట్టేవారు, మద్యం సేవించే వారు అధికంగా సంచరిస్తున్నారని విమర్శించారు. "ప్రజల ఆరోగ్యమే మాకు అత్యంత ముఖ్యం" అని పేర్కొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో ఇప్పటికే మాట్లాడినట్లు తెలిపారు. రిజర్వాయర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేస్తామని, అక్కడ మద్యం సేవించే వారిపై మరియు అక్రమంగా చేపలు పట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హెచ్చరించారు.

# కేడర్ ను గుండెల్లో పెట్టుకొని చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదే

- వాళ్లు లేకపోతే మనం లేము, మన పదవులు కూడా లేవు!
- కూటమి మధ్య చిచ్చుపెట్టేందుకు గొడ్డలి పార్టీ కుట్రలు
- 11సీట్లకు పరిమితం చేసినా వైసిపి నాయకుల బుద్ధి మారలేదు
- పనిచేసిన కార్యకర్తలను శాస్త్రీయంగా గుర్తిస్తాం, పదవులిస్తాం
- అనంతపురం కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్














**అనంతపురం, కదిలించే వార్త, మే 14 :**

అనంతపురం: అనంతపురం ఎమ్మెల్యేకి ఒకటి చెబుతున్నా. కార్యకర్తలు ఐదేళ్లు ఎన్నో కష్టాలు పడ్డారు. పాదయాత్రలో నాకు అండగా నిలబడింది ప్రాణసమానమైన కార్యకర్తలే. వారందరినీ గుండెల్లో పెట్టుకుని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ అన్నారు. అనంతపురంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... కార్యకర్తలు లేకపోతే మీరు, నేను లేము. పదవుల్లో ఎవరూ శాశ్వతం కాదు, పనితీరు సరిగా లేకపోతే చంద్రబాబు పీకి పడేస్తారు. క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ తీసుకుని కరెక్టు చేసుకుని ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే చాలావరకు కార్పోరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ఇంకా ఇవ్వాల్సినవి ఉన్నాయి. పద్ధతి ప్రకారం న్యాయం చేస్తూ ముందుకెళ్తున్నాం. మనమధ్య సోషల్ మీడియాలో చిచ్చుపెట్టేందుకు గొడ్డలి పార్టీ ఫేక్ వాళ్లు ప్రయత్నిస్తారు. పార్టీ కేడర్ అప్రమత్తంగా ఉండాలి. కడపలో హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసిపి సైకోలు కుట్రపన్నారు. వారి చరిత్ర తెలుసుకనుకనే ఎవరూ స్పందించలేదు. సొంత బాబాయిని లేపేసి నారాసుర రక్తచరిత్ర అని సాక్షిలో రాశారు. దానివల్ల మనం తీవ్రంగా నష్టపోయాం. ట్రైనింగ్ కు వచ్చినపుడు మీలో చాలామందిని నేను కలిశాను. కాఫీకబుర్లలో క్షేత్ర స్థాయి సమస్యలు తెలుసుకుని సరిచేసుకుంటూ వెళ్తున్నా. ఇంకా సమస్యలున్నాయి. సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నాం.

## కార్యకర్తల కష్టం వల్లే మనకు అధికారం

మేం మంత్రిపదవుల్లో కూర్చోవడం వెనుక కార్యకర్తల కష్టం, త్యాగం దాగి ఉన్నాయి. 2019 – 24 నడుమ వేలాదిమంది కార్యకర్తలపై కేసులు పెట్టారు, ఇబ్బంది పెట్టారు. ఏకంగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లుకట్టారు. ఎంత వేధింపులకు గురిచేసినా ఎత్తిన పసుపుజెండా దించకుండా పోరాడింది కార్యకర్తలే. పౌరుషాల గడ్డ అనంతపురం జిల్లా. ఈరోజు ధర్మవరంలో ఆర్ డిటి ఆసుపత్రికి వెళ్లా. అక్కడ పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. వాళ్లను చూశాక మళ్లీ పాదయాత్ర రోజులు గుర్తుకు వచ్చాయి. మీలో చాలామంది నాతో పాదయాత్ర చేశారు. ఆనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మీతో చర్చించా. అధికారంతో సంబంధం లేకుండా మీరు మా కుటుంబంపై ఎప్పుడూ ప్రేమ, అభిమానం చూపుతానే ఉన్నారు. ఎన్టీఆర్ ను మూడుసార్లు గెలిపించింది, మా మామ హరికృష్ణను శాసనసభకు పంపింది, మరో మామ బాలయ్యను మూడుసార్లు శాసనసభకు పంపిన గడ్డ అనంతపురం. అందుకే ఎంతచేసిన మీ రుణం తీరదు. మీకోసం అహర్నిశలు కష్టపడతా. అనంతపురం జిల్లాను నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. అనంతపురం ప్రజలు కష్టాన్ని నమ్ముకునేవారు, చంద్రబాబు హార్టికల్చర్ కు మారమంటే వెంటనే మారారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నేను బాధ్యత తీసుకుంటా.

## సామాన్యులను సైతం పొలిట్ బ్యూరోకి తెచ్చాం

మొన్న జరిగిన మహానాడులో ఆరు శాసనాలు తీసుకున్నా. అందులో నా హృదయానికి దగ్గరైంది కార్యకర్తే అధినేత. వైకాపా మూకలు బెదిరిస్తున్నా మీసాలు మెలిపెట్టి నామినేషన్ వేసిన అంజిరెడ్డి తాత, జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య ధైర్యం మనందరికీ ఆదర్శం నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే కార్యకర్తలే మన బలం. గతపాలనలో ఎంతోమంది కార్యకర్తలను చంపారు, అంతకుముందు పరిటాల రవిని కూడా హతమార్చారు. ఎన్నికష్టాలు ఎదురైనా మీరు పార్టీకి అండగా నిలబడ్డారు. అందుకే టిడిపిలో కార్యకర్తే అధినేత. కష్టపడి కేడర్ ను గుర్తించేందుకే టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. సామాన్య కార్యకర్తను పొలిట్ బ్యూరోకి తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీది. మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్ చార్జిని పొలిట్ బ్యూరో సభ్యులను చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది.







## నమ్మిన సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం

తెలుగుదేశం పార్టీ కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం. ఇంత పెద్ద ఫ్యామిలీలో సమస్యలు ఉంటాయి. పార్టీలో సంస్కరణలు తేవడానికి నాకు రెండు సంవత్సరాలు పట్టింది. నమ్మిన సిద్ధాంతం కోసం నేను రాజీలేని పోరాటం చేస్తా. మనపార్టీలో కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బుపేరు అలక. కోపమొస్తే మనం వేరే నాయకుడుకి జైకొట్టం, అలిగి ఇంట్లో పడికుంటాం. దానివల్ల పార్టీ నష్టపోతుంది. అనుకున్నది సాధించుకోవడానికి ఒకటికి పదిసార్లు నాయకుల వద్దకు వెళ్లాలి. అలిగి ఇంటిలో పడుకోవద్దు. భారతదేశ చరిత్రలో ప్రమాదబీమా కింద రూ.5లక్షలు ఇచ్చే పార్టీ తెలుగుదేశం మాత్రమే. సామాన్య కార్యకర్తను పొలిట్ బ్యూరో చేసే ఘనత మనదే. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకే మై టిడిపి యాప్ తెచ్చాం. అందులో జల్లెడబట్టి ప్రతిభ కనబర్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం.

## గొడ్డలిపార్టీకి ఇంకా బుద్ధిరాలేదు

వైసిపి వాళ్లకు తెలిసింది గొడ్డలి, రపరప. ప్రజలను గాలికొదిలేసి గొడ్డలి పట్టుకోవడం వల్లే ప్రతిపక్ష హోదా కూడా రాకుండా పోయింది. వాళ్లకు ఎండ్ కార్డు వేసేది పసుపు సైన్యమే. ఇప్పటికీ వాళ్లు బూతులు తిడుతూనే ఉన్నారు, వారికి ఇంకా బుద్ధిరాలేదు. ఆ 11 కూడా వద్దనుకుంటున్నట్లుగా ఉన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు. పాదయాత్ర సమయంలో రెడ్ బుక్ పట్టుకుని ఊరూరా తిరగా. చట్టాలు ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు. డౌట్ కార్యకర్తకు అవసరం లేదు. అధికారం ఉంది కదా అని అహంకారం వద్దు, దానివల్లే గొడ్డలిపార్టీకి 151 సీట్లు 11 అయ్యాయి. ప్రజలు ప్రతి అడుగు గమనిస్తూనే ఉంటారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అనునిత్యం ప్రజలమధ్య ఉండాలి, సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలి. కార్యకర్తలు, నాయకుల నడుక ఆత్మీయ కలయిక ఉండాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు దశలవారీగా తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేయాలి.

## సూపర్ -6 హామీలు నెరవేర్చేందుకు కష్టపడుతున్నాం!

గత ప్రభుత్వం అప్పులు చేసి, అభివృద్ధిని గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ -- 6 హామీలు నిలబెట్టుకునేందుకు ఆర్థికమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. మహిళలకు ఉచిత బస్. మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇదివరకెన్నడూ లేనివిధంగా 16వేల టీచర్ పోస్టులు, 6వేల కానిస్టేబుళ్లు భర్తీచేశాం. జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. ఇదంతా ప్రజలకు తెలియజేయాలి. చేసిన పని చెప్పుకోకపోతే పార్టీకి అన్యాయం చేసిన వారవుతారు. 2019లో కియా పెనుగొండకు తెస్తే అక్కడ కూడా ఓడాం. చేసింది చెప్పుకోక పోవడం వల్లే ఓటమి పాలయ్యాం. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది.

## అనంతపురానికి ఫైటర్ జెట్లు రాబోతున్నాయి!

అనంతపురానికి కార్లే కాదు... ఫైటర్ జెట్లు రాబోతున్నాయి. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. ఏపీలో నమో జోడి ఉంది. నమో అంటే నాయుడు, మోడీజీ. ఎన్డీఏలో కీలకపాత్ర వహించడం వల్లే విశాఖ ఉక్కు కాపాడుకున్నాం. రైల్వే జోన్ తెచ్చుకోగలిగాం. అమరావతి, పోలవరం పనులు శరవేగంతో సాగుతున్నాయి. రాయలసీమకు హైకోర్టు బెంచి రాబోతోంది. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న వాళ్లందరం మిసైల్ లాంటివాళ్లం. మమ్మల్ని నడిపించే జీపీఎస్ పేరు చంద్రబాబునాయుడు. ఆయనకు అనుభవం ఉంది. ఆయన నుంచి చాలా నేర్చుకున్నాం. అన్ని విషయల్లో ఏకీభవించం. నాలుగు గోడల మధ్య చర్చించి, బయటకు వచ్చాక ఒకేమాటపై నిలుస్తాం.

## మోడీజీ పిలుపును అంతా పాటిద్దాం

ప్రధాని నరేంద్ర మోడీ నా దేశం నా బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రస్తుతం అమెరికా -- ఇరాన్ మధ్య యుద్ధం జరుగుతోంది. స్ట్రైట్ ఆఫ్ హోర్మూజ్ నుంచి మనకు క్రూడాయిల్ వస్తుంది. యుద్ధం మొదలయ్యాక ఇరాన్ దానిని మూసేసింది. దానివల్ల ధరలు పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల వల్ల బంగారం ధరలు కూడా పెరిగాయి. ప్రధానమంత్రి పిలుపును బాధ్యతగా తీసుకొని అందరూ పొదుపు పాటించాలి. 2 కార్లు వాడేవారు ఒకటి వాడాలి. నేను రెండు కార్లు మాత్రమే వాడుతున్నా. బంగారు కొనుగోలు తగ్గించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పొదుపు చాలా అవసరం. ఇందుకోసమే ప్రధాని 7 అంశాలతో పిలుపునిచ్చారు. మనమంతా పాటించాలి. సింగపూర్ ప్రధాని మాట్లాడుతూ హోర్మూజ్ తెరిచినా సంవత్సరం ఇబ్బంది పడతామని చెప్పారు. ప్రధాని ముందుచూపుతో దేశప్రజలను అప్రమత్తం చేశారు. దీనిపై ఒక కార్యక్రమం చేపట్టబోతున్నాం, త్వరలో వివరాలు తెలియజేస్తాం. అందరూ కలసికట్టుగా కూటమి బలోపేతం కోసం పనిచేయాలి.

## అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం

అనుకున్న అభటవృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం. గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ఒకే పార్టీ అధికారంలో ఉండటం వల్ల ఎంతో అభివృద్ధి చెందాయి. గత ప్రభుత్వంలో రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. ఆనాటి ముఖ్యమంత్రి రోడ్డుపై వస్తుంటే పరదాలు కట్టారు. దేవాలయం లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిచేశారు. అధికారం వచ్చింది కదా అని ఐదేళ్లలో పడిన కష్టాలను మర్చిపోకూడదు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కొంతమంది మనలను ఇబ్బంది పెట్టారు. అటువంటి వారిని వదిలేది లేదు. నాడు నేడు ఎప్పుడూ కార్యకర్తలు, ప్రజలకు అండగా నిలబడతా. ఈరోజు ధర్మవరంలో ఆర్ డిటి ఆసుపత్రిని చూశా, మాంచో గారిని కలిశాం. 2020నుంచి వారు లైసెన్సు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యను పరిష్కరించాం. ఆర్ డిటికి అండగా నిలబడ్డామని యువనేత లోకేష్ చెప్పారు. సమావేశం అనంతరం దాదాపు 1500మంది కార్యకర్తలతో యువనేత లోకేష్ ఫోటోలు దిగారు. పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించారు. ఇంటర్మీడియట్ లో కంటి చూపు సమస్యతో బాధపడుతున్న విద్యార్థులకు సైన్సు కోర్సులు చదివేందుకు జీఓ నెం.35 విడుదలచేయడంతో వారు లోకేష్ ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తమకు ఇచ్చిన హామీ నెరవేర్చారని ఆనందం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం పార్లమెంటు అధ్యక్షుడు పూల నాగరాజు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జోనల్ కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంటు జనరల్ సెక్రటరీ జి.శ్రీధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

